**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**
**ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ**
గగన్‌విహార్, 3వ అంతస్తు, నాంపల్లి, హైదరాబాద్ - 500 001.

ప్రకటన సంఖ్య : 191/సి1-1/2010 తేది: 15-03-2010

## గురుకుల మరియు ఆశ్రమ పాఠశాలలో 5వ తరగతి ప్రవేశానికి పరీక్ష ప్రకటన

1. ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ, ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమశాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సాధారణ SC,ST,BC మరియు మైనార్టీ గురుకుల పాఠశాలల్లోనూ మరియు ఎంపికచేసిన గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో 2010-2011 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతిలో విద్యార్థులను చేర్చుకోవడానికి రాష్ట్రవ్యాప్త **ఉమ్మడి ప్రవేశపరీక్ష 23-05-2010 తేదీ నాడు ఉదయం 11గం.ల నుండి మధ్యాహ్నం 1గం.ల** వరకు నిర్వహించబడును.

**గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి అర్హత :**

2. OC మరియు BCలకు చెందినవారు 9 నుండి 11 సంవత్సరాల వయస్సుకు మించి ఉండరాదు. SC,ST ల వారు 9 నుండి 13 సంవత్సరాల వయస్సుకు మించిఉండరాదు.

3. **2008-09 మరియు 2009-10 రెండు విద్యాసంవత్సరాలలో అంతరాయం లేకుండా గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపుపొందిన పాఠశాలల్లో మాత్రమే చదువుతూ ఉండి ఉండాలి.** (SC,ST వారికి ఈ నిబంధన మినహాయింపు ఉంటుంది)

4. విద్యార్థుల **ఎంపికకు** ప్రతి జిల్లా ఒక యూనిట్‌గా పరిగణింప బడుతుంది. ఏజిల్లాలోని గురుకుల పాఠశాలలో ప్రవేశానికి ఆ జిల్లాకు చెందిన, పరీక్షరాసిన విద్యార్థుల నుండి ఎంపిక చేస్తారు. కొన్ని బిసి మరియు మైనార్టీ పాఠశాలల ఎంపికకు సంబంధించి ఇతర జిల్లాల విద్యార్థులకు కూడా ప్రాస్పెక్టస్‌లో సూచించిన విధంగా ప్రవేశ ఎంపికకు అర్హత ఉంటుంది. ఎంపిక (1) **రిజర్వేషన్** మరియు (2) ఉమ్మడి ప్రవేశ పరీక్షలో **ప్రతిభ** ప్రాతిపదికన జరుగుతుంది.

5. ఉమ్మడి ప్రవేశపరీక్ష **దరఖాస్తుఫారాలు** అన్ని రెసిడెన్షియల్ మరియు ఆశ్రమ పాఠశాలలు, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం, ఉప విద్యాశాఖాధికారి కార్యాలయం మరియు గిరిజన ప్రాంతాలలోని ITDA, ప్రాజెక్ట్ అధికారి కార్యాలయాలలో **22-03-2010 నుండి 12-04-2010** వరకు అమ్ముతారు.

6. పూర్తిచేసిన దరఖాస్తులు **15-04-2010 తేదీలోపల ప్రాస్పెక్టస్‌లో జిల్లా వారీగా సూచించిన నింపిన దరఖాస్తులు పంపవలసిన చిరునామాకు చేరునట్లు వ్యక్తిగతంగాకానీ, పోస్టుద్వారా కానీ పంపాలి.** అడ్రస్ ప్రాస్పెక్టస్ 20,21పేజీలలో ఇవ్వబడింది.

7. **ఉమ్మడి ప్రవేశ పరీక్ష దరఖాస్తు వెల** : రూ. 25/-లు (ఇరువదిఐదు రూపాయలు మాత్రమే). ఇతర వివరాలకు ప్రాస్పెక్టస్ చూడండి.

(నాటాం రెడ్డిప్రకాష్), **కన్వీనర్**
గురుకుల పాఠశాలల మరియు
ఆశ్రమ పాఠశాలల ఉమ్మడి ప్రవేశ పరీక్ష 2010